www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్తంభాద్రి భద్రాద్రి

గురువారం | 15 | జనవరి | 2026 పేజీలు : 8

## సమస్యలపై పోరాటం వాటి పరిష్కారమే సిపిఐ ధ్యేయం



- వందేళ్ల స్ఫూర్తితో బలమైన ఉద్యమాలు చేద్దాం
- సిపిఐ శత వసంత ఉత్సవ ముగింపు సభను జయప్రదం చేయండి
- ఎంఎల్‌ఏ కూనంనేని

2లో

# పోరాటాల స్మరణ భవిష్యత్తు కార్యాచరణ



**-18న నూరేళ్ల సిపిఐ సమర సంబురం : బాగం**

**-ఖమ్మంలో వంద అడుగుల జెండా ప్రదర్శన**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** వందేళ్ల పోరాటాలను మననం చేసుకుని త్యాగాలను స్మరించుకుని భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించే లక్ష్యంగా ఈనెల 18న సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభ జరుగుతుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి బాగం హేమంతరావు తెలిపారు. 2024 డిసెంబర్ 26న కాన్‌పూర్‌లో ప్రారంభమైన శతాబ్ది ఉత్సవాలు జనవరి 18న ఖమ్మంలో జరిగే సభతో ముగుస్తాయని ఈ సందర్భంగా జాతీయ కౌన్సిల్ సమావేశంతో పాటు జాతీయ స్థాయి సెమినార్‌ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శతాబ్ది ఉత్సవాల ప్రచారంలో భాగంగా బుధవారం వంద అడుగుల సిపిఐ జెండాతో ఖమ్మంలో ప్రదర్శన నిర్వహించారు. బైపాస్ రోడ్డు సిపిఐ కార్యాలయం నుండి ప్రారంభమైన ప్రదర్శన కొత్తబస్టాండ్ మీదుగా రాపర్తి నగర్ ఫ్లైఓవర్ వరకు సాగి అక్కడి నుంచి బైపాస్ రోడ్డులో ఎన్‌టిఆర్ విగ్రహం వరకు సాగింది. ప్రదర్శనను ఉద్దేశించి బాగం హేమంతరావు మాట్లాడుతూ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ లక్ష్యమే ప్రజలకు హక్కుల సాధన, సమానత్వం, సంక్షేమమని ఆ ఆశయ లక్ష్యంతో

మిగతా 2లో..

## ఖండాంతారాల్లో సిపిఐ వందేళ్ల పండుగ




**ప్రజాపక్షం/ ఖమ్మం :** సిపిఐ శతాబ్ది ఉత్సవాలు భారతదేశంలోనే కాకుండా ఖండాంతారాల్లో సైతం జరుగుతున్నాయి. ఖమ్మం జిల్లాకు చెందిన కమ్యూనిస్టు పార్టీ కుటుంబాలకు చెందిన వారు అమెరికా, ఇంగ్లాండ్, కెనడా, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో నివసిస్తున్న యువకులు సిపిఐ శతాబ్ది సంబురాలను జరుపుతున్నారు. వామపక్ష భావాజాలం కలిగిన యువకులు ఒక చోట పార్టీ చరిత్రను మననం చేసుకుంటూ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ మరింత పురోగమించాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ శతాబ్ది ఉత్సవ శుభాకాంక్షలను తెలియజేసుకుంటున్నారు. సిపిఐ ఖమ్మం నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా తనయుడు లతీఫ్‌పాషా నేతృత్వంలో లండన్‌లో సిపిఐ శతాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ఇతర దేశాల్లో కూడా శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తూ రానున్న కాలంలో కమ్యూనిస్టులు పురోగమించాలని కమ్యూనిజం మాత్రమే సరైన ప్రత్యామ్నాయం అని విద్యావంతులు చాటిచెబుతున్నారు.

# మధిర సమగ్రాభివృద్ధే లక్ష్యం



డిప్యూటీ సిఎం భట్టి
- రూ.15కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
-వరద ముంపు శాశ్వత పరిష్కారం కోసం రూ.140కోట్ల నిధులు మంజూరు

2లో

# ఎరుపెక్కిన పురవీధులు



-ఖమ్మం నగరానికి నూతన శోభ

-18న సిపిఐ ముగింపు సభకు భారీ అలంకరణ

2లో..

# ఆగని పందెం.. తగ్గని జోరు..!



**-ఆంధ్రా వైపు పరుగులు**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** సంక్రాంతి అంటేనే గంగి రెద్దులు, రంగవల్లికలు అనుకునే స్థాయి నుంచి ఇప్పుడు కోడి పందాలు మాత్రమే అనే స్థాయికి చేరింది. ఆంధ్రా వైపు పరుగులు పెడుతున్నారు. తెలంగాణలో కోడి పందాలపై ఆంక్షలు ఉండటం ఆంధ్రాలో ప్రజాప్రతినిధులే దగ్గరుండి పందాలు నిర్వహిస్తుండడంతో తెలంగాణలోని దాదాపు అన్ని జిల్లాల నుంచి కోడి పందాలు చూసేందుకు, పందాల్లో పాల్గొనేందుకు ఆంధ్రా వైపు పరిగెడుతున్నారు. హైదరాబాద్ మహానగరం నుంచి ఆంధ్రావాసులు బయలుదేరడంతో పాటు కోడి పందాలు చూసేందుకు వెళ్లే వారితో రోడ్లు కిటకిట లాడుతున్నాయి. ఖమ్మం జిల్లా సరిహద్దు ప్రాంతాలకు బాగా ఎగబాడుతున్నారు. మామిడి, పామాయిల్ తోటల్లో లక్షలాది రూపాయలు వెచ్చించి పందెపు బిరులు తయారు చేస్తున్నారు. కొన్ని చోట్ల ఏసి సౌకర్యాలు కూడా ఏర్పాటు చేశారంటే అతిశయోక్తి కాదు. కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి ఉమ్మడి జిల్లాల పరిధిలో కోడి పందాలను ఎక్కువగా నిర్వహిస్తారు. ఇక్కడ ప్రజాప్రతినిధులు కోడి పందాలను నిర్వహించడంతో పాటు చూపరులకు భోజన

మిగతా 2లో..

# పోరాటాల స్మరణ భవిష్యత్తు కార్యాచరణ

(మొదటిపేజీ తరువాయి)

వందేళ్లుగా ముందుకు సాగుతుందన్నారు. ఓట్లు, సీట్లు, నోట్లు కమ్యూనిస్టు పార్టీ ఎజెండాలో లేవని ప్రజల పక్షాన ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడటమే లక్ష్యంగా సిపిఐ సుదీర్ఘ ప్రయాణం సాగిందన్నారు. పాలక వర్గాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభించిన ప్రతిసారి సిపిఐ ప్రతిఘటించిందని హేమంతరావు గుర్తు చేశారు. వందేళ్ల సుదీర్ఘ పోరాటంలో ప్రజల పక్షాన పోరాడుతూ ఎందరో యోధులు ప్రాణాలను అర్పించారని వారందరికి శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నివాళులర్పిస్తూ భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కమ్యూనిస్టులతోనే సాధ్యమైందని ఇప్పుటి కేంద్ర పాలకులు ప్రజాస్వామ్య మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నారని ప్రజాస్వామ్య పరిరక్షణకు సిపిఐ మరో పోరాటానికి పిలుపునిస్తుందన్నారు. మోడీ పాలనలో దేశం కార్పొరేట్ల కబంద హస్తాల్లో చిక్కుకుందని కార్పొరేట్ల కబంద హస్తాల నుంచి ఈ దేశ సంపదను కాపాడే సత్తా కమ్యూనిస్టులకు మాత్రమే ఉందని హేమంతరావు స్పష్టం చేశారు. ఈనెల 18న ఒక మహోత్సవంలా సిపిఐ శతాబ్ది ఉత్సవాలు సాగనున్నాయని ఆయన తెలిపారు. ప్రతి ఊరు నుంచి ప్రతి ఇంటి నుంచి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు మహసభకు తరలి వస్తున్నారని తెలిపారు. ఖమ్మంలో మూడు ప్రదేశాల నుంచి ప్రదర్శనలు ప్రారంభమవుతాయని జనసేవాదళ్ కవాతు, కళాకారుల ప్రదర్శన పెవిలియన్ మైదానం నుంచి మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమవుతుందని హేమంతరావు తెలిపారు. వైరా రోడ్డు నుంచి వచ్చే వాహనాల ద్వారా వచ్చిన వారితో ప్రదర్శన శ్రీశ్రీ విగ్రహం నుంచి సభా స్థలి ఎస్ఆర్అండ్ బిజిఎన్ఆర్ కళాశాల మైదానంకు చేరుకుంటుందన్నారు. రెండవ ప్రదర్శన నయాబజార్ కళాశాల మైదానం నుంచి ప్రారంభమై పాత




బస్టాండ్, జెడ్పిసెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ కళాశాల మైదానంకు చేరుకుంటుందని హేమంతరావు తెలిపారు. ఈ మూడు ప్రదర్శనలకు సిపిఐ అగ్ర నాయకత్వం నేతృత్వం వహిస్తుందన్నారు. ఈ జెండా ప్రదర్శనలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా, మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, తోట రామాంజనేయులు, సిహెచ్ సీతామహలక్ష్మి , పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, ప్రజా సంఘాల బాధ్యులు గాదె లక్ష్మి నారాయణ, నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, మద్దోజు శ్రవణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వరదా నర్సింహారావు, బోడా వీరన్న, సైదా, యాకూబ్, నాయకులు నంబూరి శంకర్‌రావుతదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై పోరాటం వాటి పరిష్కారమే సిపిఐ ధ్యేయం

**ప్రజాపక్షం/కొత్తగూడెం :** సిపిఐ శత వసంతాల సాక్షిగా సమస్యలపై పోరాటం, వాటి పరిష్కారమే ధ్యేయంగా మరో వందేళ్లు కూడా ముందుకు సాగుదామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ కార్యదర్శులు, పట్టణ కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు, మాజీ కౌన్సిలర్ల అత్యవసర సమావేశం స్థానిక శేషగిరి భవన్, సిపిఐ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ దేశ స్వతంత్రానికంటే ముందే భారత గడ్డపై ఆవిర్భవించిన సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకుందన్నారు. బ్రిటీష్ బానిస సంకెళ్ల నుండి దేశాన్ని విముక్తి చేసేందుకు సిపిఐ రాజీలేని పోరాటం చేసిందని, ఈ మహా సంగ్రామంలో ఎందరో కమ్యూనిస్టు యువకిశోరాలు రక్త తర్పణం చేశారని చెప్పారు. భూమి కోసం భుక్తి కోసం నిరంకుశ నిజాంను గద్దె దింపేందుకు జరిగిన మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నరవేల మంది ప్రాణ త్యాగాలు చేశారని, వేలాది గ్రామాలు విముక్తి పొందగా, పది వేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సిపిఐకు ఉందని, అదే విధంగా తెలంగాణ మలిదశ పోరాటంలో సిపిఐ పెద్దన్న పాత్ర పోషించిందన్నారు. నాటి నుండి నేటి వరకు అదే పోరాట పటిమతో సిపిఐ వందేళ్లుగా ముందుకు సాగుతోందని, రానున్న శత వసంతం కూడా ప్రజలు, కార్మికులు, కర్షకులు, రైతులు, వ్యవసాయ కూలీలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఉత్తేజ పూరితంగా ముందడుగు వేద్దామన్నారు. దేశంలో అధికారాన్ని అనుభవిస్తున్న బిజేపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి కషాయికరణ వైపు వేగంగా అడుగులేస్తోందని, హిందుత్వ ఎజెండాతో ముందుకు సాగుతూ మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుకుంటోందన్నారు. మోడి సర్కార్ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తోందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు కట్టబెడుతూ దేశ సంపదను కారు చౌకగా అదానీ, అంబానీ లాంటి కార్పోరేట్ దారుల చేతుల్లో పెడుతూ దేశాన్ని పేదరికం వైపుకు పరుగులు తీయిస్తోందన్నారు. సింగరేణిని ప్రైవేటీ కరణ చేసేందుకు చూస్తోందని, బొగ్గు బ్లాకులను ప్రైవేటు సంస్థల చేతుల్లో పెట్టి దశాబ్దాల చరిత్ర గల సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు చూస్తోందని మండిపడ్డారు. దేశంలోని సబ్బండ వర్గాల ప్రజానికాన్ని కట్టు బానిసలుగా మార్చేందుకు చూస్తున్న బిజేపి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని, ఇందు కోసం కమ్యూనిస్టులు ఐఖ్యత, వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐఖ్యత అనివార్యమని చెప్పారు. ఈనెల 18న ఉద్యమాల పురిటిగట్ట ఖమ్మం కేంద్రంగా సిపిఐ శత వసంత ఉత్సవాల ముగింపు సభ ఐదు లక్షల మందితో వైభవంగా జరగనుందని, 40 దేశాల నుండి కమ్యూనిస్టు ప్రతినిధులు తరలి వస్తున్నారని చెప్పారు. కమ్యూనిస్టులకు పస తగ్గిందంటూ నోళ్లు పారేసుకుంటున్న వారికి కనీ వినీ ఎరుగని రీతిలో జరిగే ఈ శత వసంత సభ కనువిప్పు కానుందని, ఈ సభను విజయవంతం చేసేందుకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. త్వరలో కార్పోరేషన్ ఎన్నికలు జరగనున్నాయని, నూతనంగా ఏర్పాటైన కొత్తగూడెం కార్పోరేషన్‌కు జరిగే ఎన్నికల్లో సిపిఐ విజయం సాధించేందుకు ఆయా డివిజన్ల కార్యదర్శులు, మాజీ కౌన్సిలర్లు ఇప్పటి నుండే కృషి చేయాలని, ప్రజలతో మమేకమై చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని, గెలుపై లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ ఎన్నికల్లో స్థానిక పరిస్థితులు, స్థితిగతుల దృష్ట్యా కలిసివచ్చే వారితో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గెద్దాడు నగేష్, మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణా చారి, బండి నర్సింహా, గుమ్మడెల్లి దుర్గ, పల్లపోతు సాయి కుమార్, పైడిపెల్లి లక్ష్మి , కైసర్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మధిర సమగ్రాభివృద్ధే లక్ష్యం : భట్టి

**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణ సమగ్రాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, మధిర శాసనసభ్యులు మల్లు భట్టివిక్రమార్క వెల్లడించారు. బుధవారం మధిర మున్సిపాల్టీ పరిధిలోని 8వ వార్డు సాయినగర్‌లో రూ.15 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మధిర మున్సిపాల్టీ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. మధిర మున్సిపాల్టీని రాష్ట్రంలోనే మోడల్ మున్సిపాల్టీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలిపారు. మధిర మున్సిపాల్టీలో వరద ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రతిపాదించినన పనులకు మున్సిపల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ నుంచి రూ.140 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రతి ఇంటి నుంచి వచ్చే మురుగు నీటి తరలింపుకు ఇప్పటికే అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు ఓవైపు జరుగుతుండగా తాజాగా మంజూరైన భారీ మొత్తం నిధులతో వరద ముంపు లేకుండా శాశ్వత పరిష్కారానికి మార్గం సుగమం కానుందని తెలిపారు. అదేవిధంగా మధిర మున్సిపాల్టీ వైరా నది వరద ముంపు నుంచి శాశ్వత విముక్తి కల్పించేందుకు భారీ రిటైనింగ్ వాల్ ప్రస్తుతం మధిర మున్సిపాల్టీలో ఉన్న వరద నీటి కాలువలకు రీ డిజైనింగ్ పనులు ఈ నిధులు ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. పట్టణంలో వరద నీటిని మళ్లించేందుకు ఆర్పిఎం చర్చి రోడ్డు నుంచి సాయిబాబా టెంపుల్ వరకు రైల్వే అండర్ బ్రిడ్జి మీదుగా వరద కాలువ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. పుల్లఖండం వారి వీధి నుండి శివాలయం వరకు, రామాలయం నుంచి యాదవ బజార్ వరకు, రైస్ మిల్లు నుంచి డంపింగ్ యార్డు వరకు, వ్యవసాయ మార్కెట్ నుంచి డంపింగ్ యార్డ్ వరకు ఇల్లెందులపాడు ప్రాంతంలో అదేవిధంగా మడుపల్లి ప్రాంతంలో, అంబారుపేట, శివాలయం, రాయపట్నం బ్రిడ్జి వరకు మొత్తం వరద కాలువ నిర్మాణం కోసం రూ.40 కోట్లు ఖర్చు చేయనున్నారు. మధిర మున్సిపాల్టీ వెంట ప్రవహిస్తున్న వైరా నది పొడవునా మొత్తం భారీ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి రూ.65కోట్లు వెచ్చించనున్నారు. ప్రస్తుతం మధిర మున్సిపాల్టీ పరిధిలో ఉన్న వరద కాలువల అన్నింటిని రి డిజైనింగ్ చేయడానికి రూ.35కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షులు మిరియాల రమణగుప్తా, టిడిపి రాష్ట్ర నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామానాథం, సిపిఐ జిల్లా నాయకులు బెజవాడ రవిబాబు, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగని పందెం.. తగ్గని జోరు..!

(మొదటిపేజీ తరువాయి)

సౌకర్యాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. పందాలు సైతం వందలు, వేలు దాటిపోయాయి. లక్షల్లో పందాలు కాస్తున్నారు. ఇక పందాలు నిర్వహించే ప్రాంతాల్లో జూదం తారాస్థాయికి చేరింది. మూడు ముక్కలాట, లోపల బయట, పేకాటతో పాటు ఇతరత్రా జూదాలను యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు. కొన్ని పందెపు ప్రాంతాల్లో పోలీస్ అధికారులే భద్రత చర్యలు తీసుకోవడం విశేషం. హైదరాబాద్‌తో పాటు కొన్ని ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఉన్నత విద్యావంతులు ఈ పందాలలో పాల్గొనేందుకు రావడంతో పాటు పందాలను చూసేందుకు మూడు రోజులు పాటు ఉండేవిధంగా ఏర్పాటు చేసుకుంటున్నారు.

# ఎరుపెక్కిన పురవీధులు

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఖమ్మం నగరం అరుణా వర్ణాన్ని పులుముకుంటున్నది. సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ ఈనెల 18న ఖమ్మంలో జరగనున్న నేపథ్యంలో ఖమ్మం నగరాన్ని పార్టీ కార్యకర్తలు ఎరుపెక్కిస్తున్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించిన విషయం విధితమే. సభా సమయం దగ్గర పడుతుండడంతో నగరాన్ని ఎర్ర తోరణాలతో అలంకరిస్తున్నారు. ఇల్లందు క్రాస్ రోడ్డు, మయూరిసెంటర్, జెడ్పి సెంటర్, వ్యవసాయ మార్కెట్ సెంటర్, వరంగల్ క్రాస్ రోడ్డు, చర్చికాంపౌండ్ సెంటర్, ముస్తఫానగర్, బోసుబొమ్మ సెంటర్, కాల్వొడ్డు తదితర కూడళ్లలో ఎర్ర తోరణాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. వైరా రోడ్డు, బైపాస్ రోడ్డులో భారీ ఎత్తున సిపిఐ జెండాలను ఏర్పాటు చేశారు. నగరంతో పాటు నరంలో ప్రవేశించే అన్ని రహదారుల్లో స్వాగత ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల చరిత్రను తెలియజేసేవిధంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. సభకు హాజరయ్యే సిపిఐ జాతీయ నాయకత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డికి స్వాగతం తెలుపుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. పాలకుల నిర్బంధాలలో, ప్రజా పోరాటాలలో మరణించిన కమ్యూనిస్టు పార్టీ నాయకులను యాది చేసుకోవడంతో పాటు తెలంగాణ సాయుధ పోరాట అమరులను స్మరిస్తూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఎటు చూసినా అరుణ పతాక రెపరెపలే కనిపిస్తున్నాయి. లక్షలాది మంది ప్రజలు హాజరుకానుండడంతో పోలీస్ యంత్రాంగం సైతం అప్రమత్తమైంది. సభా స్థలి ఏర్పాట్లను పోలీస్ అధికారులు పలుమార్లు పరిశీలించారు. నగరంలో జరిగే ప్రదర్శనతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఏర్పడకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.








# ఊరువాడ దండులా కదలిరావాలి



## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు

**ప్రజాపక్షం/చింతకాని :** జనవరి18న జరిగే సభకు చింతకాని మండలం నుంచి ఊరువాడ దండులా కదలిరావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు కోరారు.సిపిఐ శతవసంతాల ముగింపు సభ జయప్రధం చేయాలని కోరుతూ చింతకాని మండలం కొదుమూరులో సిపిఐ జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సభలో గోవిందరావు మాట్లాడుతూ కమ్యునిజం అజేయమని.. మరో వందేళ్లు ప్రజల హృదయంలో కమ్యునిజం నిలిచి ఉంటుందన్నారు. సిపిఐ ఆవిర్భావం నుంచి అనేక నిర్భందాలను ఎదుర్కొని ప్రజల పక్షాన నిలిచిందన్నారు.సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలతో పాటు రైతులు , యువజనులు మహిళ , విధ్యార్థి, వ్యవసాయ కార్మిక సమస్యలపై చారిత్రక పోరాటాలు చేసి అపూర్వ విజయాలను సాధించిందన్నారు. భారత కమ్యునిస్టు పార్టీ చరిత్రలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాం సువర్ణాక్షర లికితమని ఈ పోరాటంలో నాలుగున్నర వేల మంది అమరులయ్యారని సాయుధ పోరాటం తెలంగాణ సమాజం పై తీవ్ర ప్రభావం చూపిందని, ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చి జనజీవితంలో గొప్ప మార్పు తెచ్చిందన్నారు. వందేళ్ల సుధీర్ఘ పోరాటాన్ని నేటి తరానికి తెలియజేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు ప్రజలను సిద్దం చేసేందుకు 2026 జనవరి 18న ఖమ్మంలో చారిత్రక సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జనవరి 18న సాయంత్రం నాలుగు గంటలకు డిగ్రీ కళాశాల మైదానంలో లక్షలాది మందితో బహిరంగ నిర్వహిస్తున్నామని ఈ సభకు తెలంగాణ రాష్ట్రంతో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలిరానున్నారు. ఈ సభను జయప్రదం చేసేందుకు గ్రామం నుంచి అన్ని వర్గాల ప్రజలు తరలి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కూచిపుడి రవి, మాజీ సర్పంచ్‌లు పాతూరి వెంకటేశ్వర్లు, నక్కనబోయిన సుజాత కృష్ణ, మాజీ ఏంపీటీసీ నారపోగు హేమ నాగార్జున, నాయకులు పరభూషణాచారి, అనుబోతు వీరబాబు, నక్కనబోయిన శ్రీను, చట్లగుండ్ల సాయి, రామలింగేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ వేముల సతీష్, నాగరపోగు శ్రీను, సంపత్, కొండలు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు

## -విజేతలకు ఎంపి వద్దిరాజు బహుమతులు ప్రదానం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఖమ్మం నగరంలోని 48వ డివిజన్‌లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. బుధవారం కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు ల ఆధ్వర్యంలో రామాలయం సెంటర్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో 46, 47, 48 డివిజన్లకు చెందిన పలువురు మహిళలు పాల్గొని వివిధ రకాల ముగ్గులను వేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఎంపి వద్దిరాజు రవిచంద్ర చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు కాన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు సంక్రాంతి పండుగ అద్దం పడుతుందన్నారు. ఇది రైతుల పండుగని మూడు రోజుల పాటు ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. పిండి వంటలతో పాటు వాకిళ్ల ముందు రంగు రంగుల ముగ్గులు, కోడిపందాలు, గంగిరెద్దుల ఆటలు, గోపూజ లతో పాటు కుటుంబమంతా సంతోషంగా ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆర్‌జెసి కృష్ణ, పగడాల నాగరాజు, కిరణ్, ఆకుల గాంధీ, డా॥ తోట లక్ష్మణ్‌కుమార్, తోట రమేష్, వంగాల వెంకట్, చేతి కృష్ణ, బాబా, కిషన్‌నాయక్, శ్యాం, వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 24 నుంచి జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఈనెల 24 నుంచి మూడు రోజుల పాటు ఖమ్మంలో జిల్లా స్థాయి వాలీ బాల్ పోటీలు నిర్వహించనున్నారు. బుధవారం ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో వాలీబాల్ పోటీలకు సంబంధించి బ్రోచర్‌ను కార్పొరేటర్ కమర్తపు మురళి ఆవిష్కరించారు. ఈనెల 24, 25, 26 తేదీల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ఖమ్మం బోనకల్ రోడ్డులోని సెయింట్ మేరీస్ పాఠశాల మైదానంలో సెయింట్ మేరీస్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు కమర్తపు మురళీ తెలిపారు.ఈ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి రూ. 30వేలు, రెండవ బహుమతి రూ. 20వేలు, మూడవ బహుమతి రూ. 10వేలు అందించనున్నారు. టైముకు రాని టీములను క్రాస్ చేయడం జరుగుతుందని, ఫెడ్‌లైట్‌లతో ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు గంగిశెట్టి శ్రీనివాసరావు, కె. బాబా, రఫీ, షఫీ, అస్లాం, సంజీవరావు, తాజుద్దీన్ తదితరులు ఉన్నారు.

# విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

**ప్రజాపక్షం/చింతకాని :** విద్యతో పాటు క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని నరసింహాపురం సర్పంచ్ లోయ ఉపేందర్ పేర్కొన్నారు. బుధవారం సంక్రాంతి పండుగ సందర్భంగా ఉజ్వల యూత్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈటోర్నమెంట్‌కు క్రీడా సామాగ్రిని 6వ వార్డు మెంబర్ లంజపల్లి నిర్మల శ్రీను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఉజ్వాలా యూత్ అధ్యక్షుడు ఏపూరి శ్రీకాంత్, గ్రామ పెద్దలు జక్కుల ఉపేందర్, కర్రి తిరుమల్, లోయ సైదులు, పండగ నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మూడు రూపాయలకే మినరల్ వాటర్ పంపిణీ




**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** ప్రజలకు శుద్ధి చేసిన త్రాగునీటిని మూడు రూపాయలకు అందించడం అభినందనీయమని చింతగుర్తి సర్పంచ్ తమ్మిని ప్రియాంక తెలిపారు. బుధవారం గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను మూడు రూపాయలకు నీటి సరఫరా పంపిణీని ఉప సర్పంచ్ పెరుపాక భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రియాంక మాట్లాడుతూ గ్రామస్తుల సౌకర్యార్థం శుద్ధి చేసిన త్రాగునీటిని 20 లీటర్ల వాటర్ క్యాన్‌ను మూడు రూపాయలకు నిర్వాహకులు అందిస్తున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అనుగుణంగా త్రాగునీటిని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తమ్మిని నాగేశ్వరరావు, గ్రామశాఖ అధ్యక్షులు సూదగాని గోపయ్య, కేతినేని సీతారామయ్య, వార్డు సభ్యులు కొత్తా కొమరయ్య, పెరపాక లాల్, పఠాన్, ఇస్మాయిల్ ఖాన్, బొడ్డుపల్లి కొండలరావు, గడదాసు వెంకన్న, యాకూబ్ జాని, బుచ్చాలు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీగోదా రంగనాధుల కళ్యాణం



**ప్రజాపక్షం/చింతకాని :** ధనుర్మాసం పందర్భంగా చింతకాని చెన్నకేశవస్వామి దేవస్థానంలో శ్రీగోదారంగథుల కళ్యాణ మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కల్యాణ క్రతువును అర్చకులు ఫణిహారం శ్రీనివాసాచార్యులు, గోపీ కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు.స్వామికి విశ్వకేస పూజ, పుణ్యాహావాచనం, రక్షాబంధనం, స్నపనం, పాదపక్షాళన, యజ్ఞోపవేధారణ, నూతన వస్త్రాల సమర్పణ, మహా సంకల్పం అనంతరం మాంగల్యధారణతో స్వామివారి కల్యాణాన్ని వేద మంత్రోచ్చారణతో నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ కమిటీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎండపల్లి శ్రీనివాసరావు దంపతులు,సర్పంచ్ కిలారు మనోహర్‌బాబు , ఈవో రామకోటేశ్వరరావు, పాలకమండలి సభ్యులు ఆలయ సిబ్బంది నాగరాజు, ఉప్పెల్లి నాగార్జున, రామయ్య , భక్తులు పాల్గొన్నారు.

# నేరడలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/చింతకాని :** రాష్ట్ర ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు మండలపరిధిలోని నేరడ గ్రామానికి చెందిన ఐదుగురు లబ్దిదారులకు రూ.1,91,000/ విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ అందజేశారు. ఈ సందర్బంగా నేతాజీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల ఆరోగ్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తుందిని అన్నారు. తమకు చెక్కులు మంజూరీకి కృషిచేసిన ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క కు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోట బాలయేసు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మంకెన నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, నాయకులు చెవుల తిరుపతిరావు, మేడ భాస్కర్‌రావు, రాగం లింగబాబు, పెరిక నాగేశ్వరరావు, కోట నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమ్మెతో దిగొచ్చిన మిత్ర యాజమాన్యం

## - న్యాయమైన సమస్యలన్ని పరిష్కరిస్తామని హామీ



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండలో గల మిత్రషోరూం ఎదుట ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో 9రోజులుగా కార్మికులు, ఉద్యోగులు నిర్వహిస్తున్న సమ్మెతో బుధవారం మిత్రషోరూం యాజమాన్యం దిగొచ్చింది. ఈ మేరకు మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల్, సిఇఓ రామకృష్ణ న్యాయమైన సమస్యలన్ని పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పెరుమాళ్లపల్లి మోహన్‌రావు మాట్లాడుతూ...ఇది కార్మిక సంఘాల విజయమని, మున్ముందు కూడా అండగా నిలుస్తామన్నారు. హక్కుల సాధనలో కార్మికులు, ఉద్యోగులు చూపిన పోరాట పటిమను అభినందించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగ శ్రీనివాసరావు, రాందేవ్, వెంకటేశ్వరరావు, శుక్రుపాష, భరద్వాజ్, జాహ్నవి, నవీన్, రజిత, నర్సింహారావు, ప్రసాద్, మీరా, కృష్ణ, ప్రకాష్, ప్రవీణ్, వీరబాబు, ఉపేందర్‌చారి, సురేష్, శ్రీకాంత్, నరేష్ పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీలో ఈనెల 18సీఎం పర్యటన నేపథ్యంలో సిపి సునీల్‌దత్, అదనపు కలెక్టర్ శ్రీజ , జిల్లా అధికారులు బుధవారం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ, నర్సింగ్ కళాశాల వద్ద చేపట్టాల్సిన పనులు, ప్రోటోకల్ పై చర్చించారు. అలాగే పలు సలహాలు, సూచనలను సంబంధిత అధికారులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌డీఓ నర్సింహారావు, ఏసీపీ తిరుపతిరెడ్డి, కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలి అంత్యక్రియలకు ఆర్థికసాయం



**ప్రజాపక్షం/ఎర్రుపాలెం :** మండల పరిధిలోని జమలాపురం గ్రామం ఎస్సీకాలనీలో వృద్ధ మహిళ మువ్వా మార్తమ్మ(80) బుధవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ తుళ్లూరు నిర్మలకుమారి తమ కేఎన్ఆర్ ఫౌండేషన్ ద్వారా అధినేత తుళ్లూరు కోటశ్వరరావుతో కలిసి మార్తమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సాయాన్ని అంత్యక్రియలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రవికుమార్, స్వాతి, ముల్లంగి గ్రాబియేలు, బూసిపోగు జీవరత్నం, ముల్లంగి లాజరు, గద్దల రాబట్టు, కోట పెద్ద రత్నం, కందుకూరు ప్రభాకర్ ,గద్దల జమలయ్య, బొక్క బుజ్జిబాబు, కాలనీ పెద్దలు, సంఘ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలు




**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండల పరిధిలోని బంజర గ్రామంలో జాతీయ యువజన వారోత్సవాల్లో భాగంగా కిండల్ రూరల్ వెల్ఫేర్ సొసైటీ వారు యువతులకు రంగవల్లుల పోటీలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు వి.అనూష మాట్లాడుతూ స్వామి వివేకానందునని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువతీ యువకులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. స్వామి వివేకానందుని చిత్రటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్థినీ, విద్యార్థులకు పాటలు, డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. స్వామి వివేకానందుని జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా జరుపు కుంటామని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేమిరెడ్డి అన్నపూర్ణ, వార్డు మెంబర్లు బానోతు చంద్ర, ఉపసర్పంచ్ శివ కృష్ణ, సొసైటీ సభ్యులు పుల్లారెడ్డి, రమేష్, జయమ్మ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆటల పోటీలు ప్రారంభం



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం గొల్లెనపాడు ఎస్సీ కాలనీలో సంక్రాంతి సందడి నెలకొంది. ఈ సందర్భంగా బుధవారం కబడ్డీ పోటీలతో పాటు పలు ఆటలను వైరా ఎస్పై పుప్పాల రామారావు, సర్పంచ్ ఆళ్ళ వెంకటరావు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కనుమరుగవుతున్న మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు గొల్లెనపాడులో ఇంత పెద్ద ఎత్తున ప్రతి ఏటా ఆటల పోటీలను ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ పోటీలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వీటిని తిలకించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో గొల్లెనపాడు గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.

## ఘనంగా బోగి పండుగ



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో బోగి సందర్భంగా అక్కిశెట్టి రవితేజ, ప్రియాంక దంపతుల కూతురు చిన్నారి అక్కిశెట్టి జ్ఞాన నిహన్యాకు బోగి పండ్లు పోసి చిన్నారిని దీవించారు. ఈ బోగి పండుగ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొని చిన్నారి జ్ఞాన నిహన్యాను దీవించారు. ప్రతి సంవత్సరం బోగి సందర్భంగా జరిగే బోగి పండ్ల కార్యక్రమం వైరాలో ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాల్లో ఈ బోగి పండ్ల కార్యక్రమం కన్నుల పండుగ జరిగింది.

## భోగి.. వైభోగం !



**ప్రజాపక్షం/చింతకాని :** తెలుగు లోగిళ్ల ముంగిట ముచ్చటైన ముగ్గులతో ఆడపడుచుల సందడి మొదలైంది. మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటి రోజు బుధవారం భోగి వేడుకలను మండల ప్రజలు సంబరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేకువ జామునే భోగి మంటలు వేసి,అందమైన రంగవల్లులు దిద్ది గొబ్బెమ్మలను పెట్టారు. గొబ్బెమ్మలకు సంప్రదాయంగా పూజలు చేసి ఆడిపాడారు.పెద్దలు చిన్నపిల్లలకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. గంగిరెద్దుల ఆటలతో గ్రామల్లో సందడి నెలకొంది. చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్‌బాబు ఆధ్వర్యంలో తెల్లవారుజామున్నే మనోహర్ యువసేన యువకులు రామాలయం సెంటర్‌లో పెద్దెత్తున భోగి మంటలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిలారు మనోహర్‌బాబు, మాజీ సర్పంచ్ కిలారు సరోజిని జగనోహ్మనరావు, వార్డు సభ్యులు కిలారి బాబురావు, మాతంగి నాగరాజు, షేక్ రహమతుల్లా, పొనుగోటి బాబు, నాయకులు కోలా నాగేశ్వరరావు, బండి వెంకటేశ్వర్లు టీడీపీ జానిమియా, మల్లెల సత్యానారాయణ, బండి ప్రసాద్, యండపల్లి గోపి, బండి వెంకటరమణ, జక్కి వీరబాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ సభకు రైతులు పెద్ద ఎత్తున కదలిరావాలి



**ప్రజాపక్షం/కొణిజర్ల:** ఈ నెల18న తారీఖున ఖమ్మంలో జరిగే సిపిఐ వందేళ్ల మహా బహిరంగ సభకు కొణిజర్ల మండలం నుండి రైతులు పెద్ద ఎత్తున కదలిరావాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సీనియర్ నాయకులు కవిడె వీరభద్రం పిలుపునిచ్చారు. బుధవారం తనికెళ్లలో రైతు సంఘ సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి పడకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాపాడాల్సిన బాధ్యత ఉందని వారు పేర్కొన్నారు. పంటలకు పెట్టుబడులు పెరిగి పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం చలో ఖమ్మం కార్యక్రమాన్ని రైతులు బాధ్యతగా తీసుకోవాలని, ఆదివారం ఉదయం 10గంటలకు పెవిలీయిన్ గ్రౌండ్‌కు సకాలంలో చేరుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, సంఘ నాయకులు పెదమల్ల రత్తయ్య, లకావత్ రాములు, గుమ్మడివెల్లి సైదేశ్వరరావు, పివి.రావు, యాస వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురంలో సంక్రాంతి సంబరాలు

**- దండి భాస్కర్ మెమోరియల్‌ట్రస్ట్, ఏఐవైఎఫ్, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, క్రికెట్ టోర్నమెంట్**





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని ఏదులాపురంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని దండి భాస్కర్ మెమోరియల్‌ట్రస్ట్, ఏఐవైఎఫ్, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ పర్యవేక్షణలో ముగ్గుల పోటీలు, గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం నిర్వహించారు. ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు 550మంది మహిళలు హాజరై రంగురంగుల రంగవల్లులను గీశారు. అలాగే క్రికెట్ టోర్నమెంట్‌ను సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్, టాస్ వేయగా సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..గ్రామీణ స్థాయిలో కనబరిచే ప్రతిభ రాష్ట్ర, దేశస్థాయిలో రాణించేందుకు దోహదపడుతుందన్నారు. యువత చెడు వ్యసనాల వైపు బానిసలు కాకుండా మంచి మార్గంలో నడవాలని సూచించారు. మహిళలోని సృజనాత్మకతను వెలికి తీయడంతో పాటు ఐక్యంగా ఉంచేందుకు ముగ్గుల పోటీలు వేదికగా నిలుస్తాయన్నారు. రంగులరంగుల రంగవల్లులు తీర్చిదిద్దిన మహిళలు, వృద్ధులు, చిన్నారులను అభినందించిన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి, 31వ డివిజన్ కార్యదర్శి దొంతగాని వెంకన్న, మున్సిపాలిటీ నాయకులు ఘనపారపు వీరన్న, వెన్నం భాస్కర్, మేళ్లచెర్వు వెంకన్న, యువజన సంఘం నాయకులు గణపారపు ఉపేందర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన భీమ్ బాలోత్సవం ఉత్సవాలు



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు మండలం పగిడేరు గ్రామ పంచాయతీ లోని శాంతి నగర్ డా,, బి ఆర్ అంబేద్కర్ సెంటర్ లో గల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జై భీమ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విష్డం స్టడీ సెంటర్ శాంతి నగర్ వారు నిర్వహించిన భీమ్ బాలోత్సవం2026 సంక్రాతి ఉత్సవాలు ఘనంగా విజయవంతం అయినట్లు నిర్వాహకులు బూర్గుల కరుణాకర్ భీమ్, గైడ్ టీచర్స్ గులగట్టు రోజ భీమ్ కేర్ సంకి ఇంద్రమ్మ భీమ్ ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాతి సంబరాల్లో భాగంగా ఈ ఉత్సవాలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పగిడేరు పంచాయతీ లోని అన్నీ గ్రామాల విద్యార్థినీ, విద్యార్థులకు జనవరి 12, 13 తారీకుల్లో ఆటల, పాటల, మాటల పోటీలు నిర్వహించి విజేతలైన మొదటి ఐదుగురు విజేతలకు జ్ఞాన యుక్తమైన బహుమతులు అందజేసినట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అధ్యక్షులు గా మణుగూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగబాబు, సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ హాజరు అయ్యారని, విశిష్ట అతిధులుగా గ్రామ పంచాయతీ సర్పంచ్ కుంజ శ్రావణ్ కుమార్ రాజ, ఉప సర్పంచ్ గువ్వ రాంబాబు, ఓం ఆదిత్య ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత దాసరి రమేష్, రాష్ట్ర దళిత నాయకులు డి చెన్నయ్య, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు దామల్ల వెంకన్న, ఆయుర్వేద వైద్యులు దుబ్బాక యేసేబు, వార్డ్ మెంబెర్స్, సింగరేణి ఉద్యోగస్తులు రాజు, కమాండర్స్ దామల్ల రేణుక, గార భార్గవి విచ్చేశారు. ప్రత్యేక ఆహ్వానితులుగా కీ.శే. కామ్రేడ్ పప్పుల మల్లయ్య కుమారుడు పప్పుల జోతి బాస్, వేర్పుల రామస్వామి కుమార్తె వేర్పుల విజయలక్ష్మి, ప్రముఖ న్యాయవాది దంపతులు,వేర్పుల రామస్వామి, వేర్పుల వజ్రమ్మ దంపతులు విచ్చేసి ఈ కార్యక్రమం కు కావాల్సిన అన్నీ కానుకలు, బహుమతులు, మధ్యాహ్న భోజనం అందజేశారు. విద్యార్థుల లోని సృజనాత్మకతను వెలికితీయుటకు వారి కుమారుడు డా.పప్పుల శాంతి స్వరూప్ బసు డెంటిస్ట్ డెంటల్ డాక్టర్‌గా పట్టా పొంది రాజమండ్రి లో ప్రముఖ వైద్యాశాలలో వైద్య వృత్తిని చేపట్టిన సందర్భంగా విద్యార్థులకు ఈ బహుమతులు ప్రదానం చేసినట్లుగా పప్పుల జోతి బసు, విజయలక్ష్మి కుమార్తె పప్పుల స్నిగ్ధ బసు, అల్లుడు దాసరి సందీప్ గార్లు తెలియజేశారు.ఈ భీమ్ బాలోత్సవం 2026 కార్యక్రమం కు సహకరించిన, ఇంకా సహకరిస్తానన్న దాతలు గ్రామ పంచాయతీ సర్పంచ్ కుంజ శ్రావణ్ కుమార్ రాజకి, ఉపసర్పంచ్ గువ్వ రాంబాబుకి, వేర్పుల వెంకటేశ్వర్లు సైంటిస్ట్ కి, దొడ్డి భద్రయ్య ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్‌కి, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లుకి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పప్పుల జాన్ కి, గోపె రమేష్ కాన్స్టేబుల్ కి, బూర్గుల చైతన్య ప్రభుత్వ టీచర్ కి, డి.చెన్నయ్య దళిత సంఘం నాయకులు కి, కర్నె రవి ప్రముఖ న్యాయవాది, సామాజిక కార్యకర్త కి, టెంట్ హౌస్ స్పాన్సర్ చేసిన కుంజ వసంత్ కుమార్ దంపతులకు, మినరల్ వాటర్ స్పాన్సర్ చేసిన పీరినాకి సతీష్ కుమార్‌కి, సరుకులు స్పాన్సర్ చేసిన కిరాణా షాప్ హజరత్ కి వంట తయారు చేసిన సంకి ఇంద్రమ్మ, వేర్పుల సరోజినీ, దామల్ల దివ్య, వేర్పుల సుశీల, గులగట్టు ఉప్పలమ్మ, విద్యార్థులకు వైద్య సేవలు అందించిన ఆరోగ్య కార్యకర్తలు కర్నె ప్రమీల, ఎలుక వాణిశ్రీ, మరో ఇద్దరికీ ఈ కార్యక్రమం అంతటికి అన్ని విధాలుగా సహకరించిన జై భీమ్ యూత్ యువకులు బూర్గుల విజయ్ కుమార్ మౌర్య, కర్నె పండు, వజ్జ శ్రావణ్ కుమార్, దామల్ల అశోక్ కుమారులు, సంకి సుశాంత్, గార విజయ్, ఈ కార్యక్రమం కు సలహా ఇచ్చిన కర్నె సుశాంత్, విద్యార్థినీ, విద్యార్థులకు తల్లిదండ్రులకు, గ్రామ ప్రజలకు పేరు పేరున బూర్గుల కరుణాకర్ భీమ్ కృతజ్ఞతా జై భీములు తెలియజేశారు.

## 18న ఖమ్మంలో జరిగే బహిరంగసభను విజయవంతం చేయండి




**ప్రజాపక్షం/పాల్వంచ :** ఈ నెల 18వ, తేదీన ఖమ్మం పట్టణంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు భారీ బహిరంగ సభకు ఇంటింటికి పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం సిపిఐ తెలంగాణ రాష్ట్ర కమిటి ముద్రించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం మండల పరిధి రేగులగూడెం, తుమ్మలగూడెం, చంద్రాలగూడెం, బంజెర, ఉల్వనూరు, మల్లారం, లక్ష్మీదేవిపల్లి, మందెరికలపాడు, సత్యనారాయణపురం, సారెకల్లు, కిన్నెరసాని, యానంబైల్, పునుకుల, కోడిపుంజులవాగు, ప్రభాత్‌నగర్ తదితర గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణచందర్‌రావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ దేశంలో 1925 డిసెంబర్ 26న, కాన్పూర్‌లో ఆవిర్భివించినదని తెలిపారు. నాటి నుండి నేటి వరకు ప్రజాక్షేత్రంలో ఉంటూ అనేక పోరాటాలు చేసిందన్నారు. సిపిఐ నూరేండ్ల ఉత్సవాలను పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని ఎస్‌ఆర్ అండ్ బిజిఎన్‌ఆర్ కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభకు సుమారు 40 విదేశాలకు చెందిన కమ్యూనిస్టు ప్రతినిధులు హాజరుకానున్నారని చెప్పారు. 5లక్షల మందితో జరిగే సభ చరిత్రలో నిలిచిపోనున్నదని అన్నారు. కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, విద్యార్థులు, అన్ని వర్గాలకు చెందిన ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు, మండల నాయకులు వేములపల్లి శ్రీనివాసరావు, యు. రవీందర్, చిల్లా క్రిష్ణ, వెంకటముత్యం, సత్యనారాయణపురం సర్పంచ్ జర్పుల సంధ్య, మాజీ ఎంపిటిసి ఉంద్రాతి రవి, ఓర్సు సారయ్య, కోరం చంద్రశేఖర్, కారెగట్టు సర్పంచ్ వట్టం బాబూరావు, వినోద్, మోహన్, వజ్జా నారాయణ, కే. బాబు, మోహన్‌రావు, రేగుల గూడెం సర్పంచ్ కురసం రాములు, వి. జకరయ్య, పునుకుల సర్పంచ్ వజ్జా క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# వందేళ్ల పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై సమరశంఖం

**18న ఖమ్మం గడ్డపై ఎర్రదండు కవాతు**
**- సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా**





**ప్రజాపక్షం/కొత్తగూడెం :** సిపిఐ భారతకమ్యూనిస్టు పార్టీ వందేళ్ళు పూర్తి చేసుకుంటున్న చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ఈనెల 18న ఖమ్మం నగరంలో నిర్వహించే శతాబ్ది ముగింపు సభను అప్రతిహత విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాష పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని హేమచంద్రాపురం, కోరుకొండ, తెలగ రామవరం, శ్రీనగర్, అశోక్ నగర్ కాలనీలు, గడ్డిగుట్ట, శేషగిరినగర్, లోతువాగు, లక్ష్మీ దేవి పల్లి, అనిశెట్టిపల్లి, పట్టణ పరిధిలోని రామవరం, బూడిదగడ్డ, బర్మా క్యాంపు తదితర ప్రాంతాల్లో ఆయన బుధవారం విస్తృతంగా పర్యటించి సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ శతాబ్ది కాలంగా ఎర్రజెండా పేదలు, కార్మికులు, రైతుల హక్కుల కోసం అలుపెరగని పోరాటాలు చేస్తోందన్నారు. భూ పోరాటల నుండి హక్కుల సాధన వరకు సిపిఐ అగ్రభాగాన నిలిచిందన్నారు. ప్రస్తుత పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఖమ్మం సభ ఒక దిక్సూచిలా నిలుస్తుందని సాబీర్ పాషా ధీమా వ్యక్తం చేశారు. గ్రామ గ్రామాన కార్మికులు, కర్షకులు మేధావులు ఈ సభకు భారీ ఎత్తున తరలిరావాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశాల్లో సిపిఐ నాయకులు చంద్రగిరి శ్రీనివాస్, గెద్దాడు నగేష్, పల్లపోతు సాయి, లగడపాటి రమేష్, లక్ష్మారెడ్డి, వైకాని కృష్ణరాజు, జర్పుల మురళి, సాదిక్ పాషా, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# విమర్శలు తీవ్రం.. అధికారులు మౌనం..!

**-క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన అధికారులు మౌనంగా ఎందుకు ఉన్నట్టు**
**-మౌనానికి అర్థం...అంగీకారమేనా...**
**-వందలాటి ట్రక్కుల మట్టి, తవ్విన డివైడర్ తారు మట్టి ఎటు వెళ్లినట్టు**
**-నిబంధనల్ని తుంగలో తొక్కుతున్న బిటి రోడ్డు పనులు**
**-ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన గుత్తేదారు**
**-కోట్ల రూపాయల పనులు అక్రమంగా జరుగుతున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు**




**ప్రజాపక్షం/అశ్వాపురం :** అశ్వాపురంలోని కొత్తగూడెం, మణుగూరు ప్రధాన రహదారిపై చేపడుతున్న బీటీ రోడ్డు పనులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్నాయన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. రోడ్డుల అభివృద్ధి పేరుతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, పాత రోడ్డును ఎలా తొలగించాలి, ఏ ప్రమాణాలు పాటించాలి అన్న విషయాలను పూర్తిగా విస్మరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**రోడ్డును తవ్వేటప్పుడు నిబంధనలు పాటించారా....**

నిబంధనల ప్రకారం పాత బీటీ లేదా సీసీ రోడ్డు ఉన్న చోట మిల్లింగ్ మెషిన్ లేదా కట్టర్‌తో మాత్రమే పై లేయర్ తొలగించాల్సి ఉంగా, కొన్ని చోట్ల మొత్తంగా రోడ్డును తవ్వేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. అవసరమైన మేరకే దెబ్బతిన్న భాగాలను తీసి వేయాల్సిన బదులు, రోడ్డు లెవల్‌ను మార్చేస్తూ అక్రమ పనులు జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మట్టి రోడ్డు లేదా పాత తారు రోడ్డులో పైభాగంలోని బలహీనమైన మట్టిన మాత్రమే తొలగించి సబ్ గ్రేడ్‌ను బలపరచాల్సి ఉండగా, ఈ ప్రక్రియను పూర్తిగా పక్కన పెట్టి నాణ్యత లేని పనులు చేపడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. లేయర్ వారీగా కంపాక్షన్ చేయకపోవడం వల్ల కొత్తగా వేసిన రోడ్లు కొన్ని నెలలకే పగుళ్లకు పరిమితమవుతాయని ప్రజలు అంటున్నారు.

**కాగితాలకే పరిమితమవుతున్న నిబంధనలు...**

బీటీ రోడ్డు నిర్మాణం ఐఆర్సి, మోర్త్, రాష్ట్ర ఆర్‌అండ్‌బి నిబంధనల ప్రకారం జరగాల్సి ఉన్నా, చాలా చోట్ల ఈ ప్రమాణాలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. సబ్ గ్రేడ్, జీఎస్‌బీ, డబ్ల్యూఎంఎం, ప్రైమ్ కోట్, టాక్ కోట్ వంటి కీలక దశలను పట్టించుకోకుండా తారుపోస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థను పక్కన పెట్టి రోడ్డు వేయడం మరో పెద్ద సమస్యగా మారింది. డ్రైనేజీలను మట్టితో పూడ్చడం, కొన్ని చోట్ల పూర్తిగా మూసివేయడం వల్లన వర్షాకాల్లో రోడ్లన్నీ చెరువుల్లా మారుతాయని స్థానికులు తెలుపుతున్నారు. డ్రైనేజీ లెవల్ కంటే దిగువగా రోడ్లు వేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ప్రభుత్వ ఆదాయానికి గండి కొడితే తీసుకోవలసిన కఠిన చర్యలు....**

రోడ్డు తవ్వకాల్లో వచ్చిన మట్టిన అక్రమంగా తరలించడం ద్వారా ప్రజాధనాన్ని దోచుకుంటున్నారన్న ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. నిబంధనల ప్రకారం ఆ మట్టి ప్రభుత్వ ఆస్తి అయినప్పటికీ, అనుమతి లేకుండా తరలిస్తూ ఎంఎండిఆర్ చట్టం, ఐపిసి 379 ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉన్నా, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇలాంటి అక్రమాలు కొనసాగుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**రోడ్డుకు వాడే ముడి పదార్థాలలో నాణ్యత ఎంత...**

మరో వైపు బీటీ రోడ్లలో వాడాల్సిన తారు. కంకర, చిప్స్ నాణ్యతపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నాణ్యత లేని పదార్థాలు వాడటం వల్ల కొన్ని నెలలకే రోడ్లు పగుళ్ల వచ్చి పాడువుతున్న పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా, బీటీ రోడ్డు పనుల్లో పని చేస్తున్న లేబర్‌కు అవసరమైన సేఫ్టీ పరికరాలు కల్పించకపోవడం ద్వారా వారి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుతున్నారని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం హెల్మెట్, గ్లౌస్, షూస్ వంటి రక్షణ సామాగ్రి తప్పని సరిగా ఇవ్వాల్సి ఉండగా, చాలా చోట్ల అవి కనిపించడం లేదు. ప్రజాధనం వెచ్చించి చేపడుతున్న రోడ్డు పనులు నాణ్యతతో, నిబంధనల ప్రకారం జరగాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాలంటున్న ప్రజలు...**

మొత్తంగా బీటీ రోడ్డు పనుల్లో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యానికి అడ్డుకట్ట వేయాలని, ఏఈ, డీఈ, ఈఈ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నాణ్యత లేని రోడ్లతో పాటు వరదల సమస్యను ఎదుర్కొంటున్న పట్టణ వాసులు, అధికారుల తక్షణ జోక్యం కోరుతున్నారు.

# కామేపల్లిలో ముగ్గుల పోటీలు

**ప్రజాపక్షం/కామేపల్లి:** మండల కేంద్రమైన కామేపల్లిలోల ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో అజ్మీర కృష్ణ, మంజుల, ధరావత్ మోహన్‌లాల్ సారథ్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన కామేపల్లి, రామకృష్ణాపురం పంచాయితీ పరిధిలోని మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ డివిజనల్ మేనేజర్ చల్లా రాములు అందజేశారు. ఈకార్యక్రమంలో కామేపల్లి, రామకృష్ణాపురం పంచాయితీ సర్పంచులు అజ్మీర బుల్లి, ధ్వలి, ఉప సర్పంచ్ నాగమణి, మహిళలు పాల్గొన్నారు.

## కూసుమంచి ఐబీడీఈగా శ్రీనివాసరావు

**ప్రజాపక్షం/కూసుమంచి:** నీటిపారుదల శాఖ విభాగంలో క్రితంలో కూసుమంచి ఐబీడీఈగా పని చేసిన రత్నకుమారి బదిలీ కాగా ఆమె స్థానంలో నూతనంగా డీఈ బాధ్యతలను బి శ్రీనివాసరావు అప్పగిస్తున్నట్లు ఇరిగేషన్ శాఖ ఈఈ బాణాల రమేష్‌రెడ్డి తెలిపారు. నీటి పారుల శాఖకు సంబంధించి చెరువులు, కాలువలు, మొదలైన పనులను శ్రీనివాసరావు నేతృత్వంలో విధులు నిర్వహించనున్నారు.

## పురావస్తు తవ్వకాలు ప్రారంభం



**ప్రజాపక్షం/మణుగూరు:** పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ), హైదరాబాద్ సర్కిల్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, జనంపేటలోని దేవనగరం పాండురంగాపురం గ్రామ పరిధిలో ఉన్న ప్రాగైతిహాసిక మెగాలిథిక్ స్థలంలో పురావస్తు తవ్వకాలు ప్రారంభమయ్యాయి. ఈ తవ్వకాలను పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ డా. నిఖిల్ దాస్ ఎన్. అధికారికంగా ప్రారంభించారు. ఈ తవ్వకాల ప్రారంభం, ప్రాంతంలోని ప్రాచీన సాంస్కృతిక వారసత్వాన్ని శాస్త్రీయంగ్గా తవ్వి, లిఖితపూర్వకంగా నమోదు చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుంది.

## కార్పోరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగరటం ఖాయం



**ప్రజాపక్షం/పాల్వంచ :** మెజారిటి సీట్లను గెలుచుకొని కొత్తగూడెం కార్పోరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగరటం ఖాయమని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచలో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం కార్పోరేషన్ ఎన్నికల ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదని అన్నారు. రైతులకు రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫి, రైతుభీమా, సన్నదాన్యానికి బోనస్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, పేదలకు సొంటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ గృహ పథకం లాంటి తదితర పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. అలాగే ఫిబ్రవరిలో జరిగే కొత్తగూడెం కార్పోరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అధిక డివిజన్‌లలో విజయం సాధించి కొత్తగూడెంపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వజ్జల రాము, కొండూరి లక్ష్మణ్, బొందిల బాలు, వెంకటక్రిష్ణ, సంపత్, ధర్మరాజుల రమేష్, యాట రాఘవ, యాట వినయ్, యాట నరసింహరావు, పానుగంటి సాయి తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిలో మెరిసిన గ్రామీణ విద్యార్థి




**ప్రజాపక్షం/కల్లూరు:** హైదరాబాద్‌లోని మల్లారెడ్డి యూనివర్సిటీలో వ్యవసాయ కోర్సును చదువుతున్న విద్యార్థి చదువుతున్న ప్రవీణ్ ఎనిమిది నుంచి నేటి వరకి జరిగిన రాష్ట్రపతి నిలయంలో ఉత్సవం సందర్భంగా సైన్స్ కోర్స్ పై పాఠశాల విద్యార్థులకు కౌన్సిలింగ్ విధానం, వ్యవసాయ విద్యా విధానం, ఉద్యానవన శాఖ ఇంజనీరింగ్, పాల ఉత్పత్తి, మత్స్య పెంపకం కోర్సులు, ప్రాముఖ్యత అవగాహన కల్పించిన విధానంపై కల్లూరు మండలం పెద్ద కోరుకొండి గ్రామానికి చెందిన కోమటి ప్రవీణ్ కు జాతీయ శాస్త్రవేత్తలు ప్రశంసా పత్రం, ప్రతిభా ధ్రువీకరణ పత్రంను విద్యార్థికి అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి యూనివర్సిటీ హైదరాబాద్ వారు యాజమాన్యం, అధ్యాపకులు విద్యార్థి కోమటి ప్రవీణ్ ను కల్లూరు మండల ప్రజలు పెద్ద కోరుకొండి ప్రముఖులు, ప్రజలు హర్షిస్తూ అభినందించారు.

## రెడ్డి శ్రీనివాసరావుకు డాక్టరేట్



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండలం చిన్న కోరుకొండి గ్రామానికి చెందిన మలేషియా దేశంలో యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ పొందిన రెడ్డి శ్రీనివాసరావుకు చిన్న కోరుకొండి గ్రామ సర్పంచ్ బూదాటి గీతారెడ్డి గ్రామ ప్రజలు, పెద్దలు, యువజన నాయకులు, యువతీ యువకులు వారి ఆధ్వర్యంలో రెడ్డి శ్రీనివాసరావును బుధవారం ఘనంగా సన్మానించి వారు సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రెడ్డి తిరుపతిరావు, రెడ్డి వెంకటేశ్వరరావు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ తోట కనకారావు, వెంకటేశ్వరరావు, తోటకూర శేషగిరిరావు, వడ్లమూడి కృష్ణమూర్తి, ఇంటి తిరుపతిరావు, విశ్రాంత డి ఈ పుల్లా దాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరుపెక్కిన ఏదులాపురం

**-సిపిఐ శతాబ్ది వేడుకలకు ఖమ్మంరూరల్ ముస్తాబు**
**- సీఎం రేవంత్‌రెడ్డిని ఆకర్షించనున్న తోరణాలు, ఫ్లెక్సీలు**
**- ఎర్రని పిలుపుకు చిహ్నంగా ముమ్మర ఏర్పాట్లు**






**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురంమున్సిపాలిటీలోని వరంగల్‌క్రాస్‌రోడ్డు, కోదాడక్రాస్‌రోడ్డుతో మున్సిపాలిటీలోని కూడలులు ఎరుపెక్కాయి. అలాగే ఖమ్మంరూరల్ మండలంలోని సిపిఐ గ్రామాలు ఎర్రదుప్పటిని కప్పుకున్నాయి. సిపిఐ శాతాబ్ది వేడుకల ముగింపులో భాగంగా ఫ్లెక్సీలు, ఎర్రజెండాల రెపరెపలతో అరుణవర్ణం పులుముకున్నాయి. ఈ నేపథ్యంలో కూడల్లలో ఏర్పాటు చేసిన తోరణలతో సుందరంగా అలంకరించారు. వరంగల్‌క్రాస్‌రోడ్డులోని హోర్డింగులపై ఏర్పాటు చేసిన భారీ స్వాగతం ఫ్లెక్సీలు ఎర్రని పిలుపుకు సందేశంగా మారాయి. ఈ నెల 18న సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనలో సైతం ఎర్రని ఆకర్షనను చూపించబోతున్నాయి. సిపిఐ పార్టీకి ఖమ్మంరూరల్ మండలం కంచుకోట కావడంతో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఈ ప్రాంతవాసి కావడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. వందేళ్ల పండుగకు ఖమ్మం వేదిక కాబోతుండటంతో సిపిఐ గ్రామాల నుంచి ప్రతి ఇంటిని ప్రజలను కదిలించేందుకు సన్నహాలు చేస్తున్నారు. అలాగే సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పుచ్చకాయల కమలాకర్ ఇప్పటికే సిపిఐ గ్రామాలలో దిశ నిర్దేశాలు చేశారు. అంతేకాకుండా ప్రధాన కూడలైన వంగల్‌క్రాస్‌రోడ్డును ఎరుపెక్కించడంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డితో పాటు ఇక్కడి కార్యకర్తల కృషి ఎనలేనిదనే చెప్పాలి. భారీ ఏర్పట్లతో పాటు సీఎం హాజరు కానుండటంతో ప్రజలలో ఆశక్తి రేకెత్తిస్తున్నాయి.

# మున్సిపాలిటీలో ఆశావహుల ముందుచూపు..!

**-ఓటరు ఇంటి తలుపు తడుతున్న ఆశావాహులు**
**-సమస్యలు పరిష్కారిస్తామంటూ హడావుడి**
**-ప్రారంభమైన రహస్యమంతనాలు?**




**ప్రజాపక్షం/వైరా:** రాష్ట్రంలో మున్సిపాల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లకు కసరత్తు జరుగుతుండడంతో మున్సిపాలిటీలో పోటీ చేసే ఆశావాహులు ముందుచూపుతో ప్రచారం ప్రారంభించారని చెప్పవచ్చును. మున్సిపాల్ ఎన్నికల షెడ్యూల్ వెలువడక ముందే ఎవరు ఏ వార్డుల్లో పోటీ చేయాలనకుంటున్నారో ఆ పార్టీ ఆశావాహులు ఓటర్ల ఇంటింటికి కలుస్తున్నారు. వారి సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇన్ని రోజులు కనిపించని వారు ఎన్నికల నేపద్యంలో ఇంటింటికి తిరుగుతుంటే ఆయా వార్డులోని ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. మున్సిపాల్ ఎన్నికల షెడ్యూల్ మున్సిపాల్ ఎన్నికల షెడ్యూల్ రాకముందే రిజర్వేషన్లు ఖరారు కాకముందే పోటీ చేసే ఆశావాహులు ఓటరు ఇంటి తలుపు తడుతున్నారు. వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో నిలబడాలని నిర్ణయించుకున్న వివిధ పార్టీల ఆశావాహులు ఎన్నికల బరిలో నిలవడానికి సిద్ధమయ్యారు. గత వారం రోజులుగా వార్డుల్లో ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పకలరిస్తున్నారు. రహస్య సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఎన్నికల బరిలో దిగేందుకు ఉత్సాహం చూపుతున్న కొందరు కొంతకాలంగా వార్డుల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అయితే రిజర్వేషన్ కలిసిరాకుంటే ఏం చేయాల అన్న దానికి ప్లాన్‌తో సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. మున్సిపాలిటీలో పురుషలకు రిజర్వేషన్ రాణిపక్షంలో భార్యలను లేదా కుటుంబ సభ్యుల్లో ఇతర మహిళలను రంగంలోకి దిబ్బేందుకు సిద్ధమవుతున్నారు. ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడు వెలువడినా రంగంలోకి దిగేందుకు ఆర్థిక వనరులను కూడా రెడీ చేసి పెట్టుకున్నారు అనే వాదన వారి స్నేహితులు ద్వారా తెలుస్తూ ఉంది. సోషల్ మీడియాలో రకరకాల పోస్టులు శుభాకాంక్షలు అభినందనలు తెలుపుతూ పోస్టులు పెడుతున్నారు. కొందరు ఆశావాహులు సంక్రాంతి పండుగ కోసం రంగుల ప్యాకెట్లను ఇంటింటికి పంపిణీ చేస్తున్నారు. మరి కొంతమంది యువతను క్యాడర్ కలిగిన నాయకులను పక్క రాష్ట్రంలో కోడిపందాలకు సైతం తీసుకుపోతున్నట్లు సమాచారం. ఇప్పటికే వార్డుల్లో కుల సంఘాలు, సంక్షేమ సంఘాలు, అభివృద్ధి సంఘాలు, కాలనీ సంఘాల వారీగా మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. రాత్రిపూట రహస్య సమావేశాలు విడివిడిగా ఏర్పాటు చేస్తున్నారు. వైరా మున్సిపాలిటీల్లో తుది ఓటరు జాబితాలను ప్రకటించారు. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశాలు ఉన్న నేపద్యంలో వార్డుల బాట పడుతూ ఉన్నారు. వైరా మున్సిపాలిటీలో 20 వార్డుల్లో హోరాహోరీగా కొనసాగనుంది. పెద్ద ఎత్తున తొలిసారి మున్సిపాల్ బరిలో దిగేందుకు అన్ని కులాల్లో అభ్యర్థులు ముందుకు వస్తున్నారు. మున్సిపాల్ రిజర్వేషన్ ఏమిటి అనేదానిని కూడా దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ప్రచారాలు అయితే ప్రారంభించారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు




**ప్రజాపక్షం/కొణిజర్ల :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తనికెళ్ల గ్రామ శాఖ ఆధ్వర్యంలో బోగి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. సిపిఐ కార్యాలయం వద్ద జరిగిన ముగ్గుల పోటీల్లో గ్రామంలోని 108 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి నవర్తి విష్ణుమూర్తి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తనికెల్ల సర్పంచ్ గడల కళావతి, సిపిఐ మండల కార్యదర్శి గడల భాస్కర్‌రావు, అకిల భారత మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి లతాదేవి పాల్గొని ప్రసంగించారు. ఈ సమాజంలో సగభాగం మహిళలే అని వారి భాగస్వామ్యంతోనే అన్ని రంగాల్లో ప్రపంచం అభివృద్ధి చెందుతుందని అన్నారు. పురుషులు కూడా మహిళల పట్ల వివక్షత చూపకూడదని వారి హక్కులను కాపాడే బాధ్యత పురుషులు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుత సమాజంలో వస్తున్న రకరకాల వింత పోకడలు అలవాట్లు పట్ల మహిళలు జాగ్రత్తతో ఉండి కుటుంబాన్ని పిల్లలను వాటికి దూరంగా ఉంచుతూ ఆరోగ్యకరంగా వారిని పెంచాలని పిలుపునిచ్చారు. సమాజం పట్ల బాధ్యతతో బాధ్యత వహించాలని కోరారు. గ్రామంలోని మహిళలు పరిశుభ్రత పట్ల పచ్చదనం పట్ల పిల్లల చదువు పట్ల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అప్పుడే సమాజం సుభిక్షంగా సంతోషంగా ఉంటుందని అన్నారు. గ్రామంలోని ప్రజలందరూ కలిసిమెలిసి కుటుంబ సభ్యుల వలె ఉండాలని ఈర్ష్య ద్వేషాలు విడనాడి బోగి మంట్లో వాటిని కాల్చి వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి యాస వెంకటేశ్వరరావు, పిన్నం పుల్లయ్య, పెదమల్ల సత్యం, మంచికంటి వెంకటి, కొర్లపాటి సురేష్, హెచ్ఐవి చైల్డ్ కేర్ కౌన్సిలర్ బక్క నాగేంద్ర, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని సర్పంచ్ గడల కళావతి ప్రారంభించగా జిల్లా కార్యవర్గ సభ్యులు దొండపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు.

## జిపి వర్కర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా రూపొందించిన క్యాలెండర్‌ను సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆవిష్కరించారు. బుధవారం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో క్యాలెండర్‌ను బాగం హేమంతరావు ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం ఏఐటియుసి ఆధ్వర్యంలో కృషి చేస్తామని తెలిపారు. పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం హరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, తోట రామాంజనేయులు, గాదె లక్ష్మి నారాయణ, జిపి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య, మండల అధ్యక్షులు బానోత్ మంగీలాల్, కార్యదర్శి మేళ్లచెరువు రాజగోపాల్, ఉపాధ్యక్షులు గోదాల నారాయణ, నాయకులు అంతోటి రాము పాల్గొన్నారు.

## వాలీబాల్ విజేత హర్యాతండా



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని హర్యాతండా గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో విజేతగా హర్యాతండా జట్టు నిలిచింది. రెండు రోజుల పాటు రఘునాథపాలెం, ఖమ్మం రూరల్, కొణిజర్ల, కామేపల్లి, ఏన్కూరు ఐదు మండలాలకు చెందిన జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో మొదటి బహుమతి రఘునాథపాలెం మండలం హర్యాతండా జట్టు రూ. 10,116, ద్వితీయ బహుమతి ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెం జట్టు రూ.6,116 లు గెలుపొందాయి. బహుమతులను సర్పంచ్ బానోత్ స్వాతి రమేష్, ఉప సర్పంచ్ బానోత్ శ్రీను లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల పోటీల్లో గెలుపొటములు సహజమని ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని చాటాలని తెలిపారు.

## ఎస్స్టార్ కార్ సర్వీసింగ్ పాయింట్ ప్రారంభం



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని తల్లాడ రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్స్టార్ కార్ సర్వీసింగ్ వాటర్, వాష్ షాపును బుదవారం వైరా ఎస్సై పి.రామారావు, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్లు గంగావత్ దినేష్, కనపాక స్పార్టకస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించి మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొనతాలపల్లి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు




**ప్రజాపక్షం/వైరా:** ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అన్ని పార్టీల నాయకులకు, కార్యకర్తకలకు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు, మిత్రులకు, బంధువులకు, మీడియా మిత్రులకు, ప్రజాప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ సంక్రాంతి పండుగ సందర్భంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిఒక్కరూ ఈ సంక్రాంతి పండుగలు కు టుంబ సభ్యులతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో సంక్రాంతి వెలుగులు నింపాలని, అష్టైశ్వార్యాలు ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆకాం క్షించారు. నియోజకవర్గంలోని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవుడి వేడుకుంటున్నారని వారు తెలిపారు.

## పల్లెల్లో భోగి మంటలు



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండలంలోని సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. భోగి పండుగ అందరికీ భోగ భాగ్యాలు కల్పించాలని చెడును దూరం చేసి మంచిని ఆహ్వానించాలని కోరుతూ జూలూరుపాడు లో భోగి మంటలు వెలిగించారు. మూడు రోజుల సంక్రాంతి పండుగలో తొలి రోజు భోగి సంబరాలు వైభవంగా జరుపుకున్నారు. ప్రజలు బుధవారం తెల్లవారుజాము నుంచే ఇంటి ముంగిళ్ళలో భోగి మంటలు వేసుకుంటూ ఆటపాటలతో ఉత్సాహం గడిపారు. సూర్య భగవానుడు ధనస్సురాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే సమయాన్ని మకర సంక్రాంతి అంటారు. ఈ పండుగకు ఒక రోజు ముందు భోగి పండుగను జరుపుకుంటారు.

# పల్లెల్లో కోఆప్షన్ సందడి..!



**-ప్రతీ పంచాయతీలో ముగ్గురికి అవకాశం**
**-ఓటు హక్కు తప్ప.. పంచాయతీలో ప్రత్యేకస్థానం**



**ప్రజాపక్షం-నేలకొండపల్లి :** పల్లెల్లో ఇటీవల పంచాయతీ ఎన్నికలు పూర్తి కాగా...పాలకవర్గం ప్రమాణ స్వీకారం పూర్తి చేశారు. గ్రామాలల్లో తిరిగి రాజకీయ సందడి నెలకొంది. పంచాయతీ పాలకవర్గంలో మరో ముగ్గురు కోఆప్షన్ సభ్యులను నియమించాల్సి ఉంటుంది. సాధారణంగా పురపాలక సంఘాలు, మండల పరిషత్ లలో మైనార్టీలకు ఈ పదవులు దక్కుతాయి. గ్రామ పంచాయతీలలో నిబంధనలకు భిన్నంగా ఉన్నాయి. పంచాయతీల అభివృద్ధి కి మార్గదర్శకంగా సూచనలు, సలహాలు ఇచ్చే వారిని నియమించాల్సి ఉంటుంది. కానీ ఆయా పంచాయతీ సర్పంచ్‌లు వారికి ఇష్టానుసారంగా నియమించుకునేందుకు ఇప్పటికే జాబితా ను సిద్ధం చేశారు.

### ఎవరిని ఎన్నుకోవాలి...

పంచాయతీల పాలకవర్గం తో సమానంగా హోదా ఉండే కోఆప్షన్ సభ్యుల ఎంపిక పై చర్చలు జోరుగా సాగుతున్నాయి. సభ్యులలో గ్రామ సమాఖ్య అధ్యక్షురాల ను తప్పని సరిగా ఎన్నుకోవాలి. మరోకరు ప్రభుత్వ కార్యకలాపాలు, జీవో లు పాలనాపరంగా పలు అంశాల పై పట్టు ఉన్న రిటైడ్ ఉద్యోగులను సభ్యులుగా నియమించాల్సి ఉంది. మరోకరు పంచాయతీ అభివృద్ధి కి పాటుపడిన వారు, భారీగా విరాళాలు ఇచ్చిన దాతలు లేదా గ్రామాభివృద్ధికి తోడ్పడే ఎన్ఆర్ఐ లను ఎన్నుకోవాల్సి ఉంటుంది. వీరి ఎంపిక లో స్థానిక ఎమ్మెల్యే నిర్ణయం కీలకం కావటం తో పదవి ని ఆశించే కొంద మంది ఇప్పటి నుంచే మంతనాలు చేస్తున్నారు.

### ప్రత్యేక స్థానం ఉంటుంది...

పంచాయతీ కోఆప్షన్ సభ్యులకు గ్రామ సభలలో పంచాయతీ సమావేశాలలో ప్రత్యేక స్థానం ఉంటుంది. వార్డు సభ్యులతో పాటు సమానంగా ప్రోటోకాల్ ఉంటుంది. గ్రామాభివృద్ధి కి సంబంధించి వీరిచ్చే సలహాలు, సూచనలకు ప్రాధాన్యత ఉంటుంది. సమావేశాలకు హాజరై చర్చలలో పాల్గొనవచ్చు ...కానీ ఏదైనా అంశం పై తీర్మానం చేసేటప్పుడు ఓటు వేసే హక్కు ఉండదు...కేవలం పంచాయతీలో సలహాదారులు గా వ్యవహరిస్తారు. దీని పై ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయాల్సి ఉంది. పంచాయతీ నిధుల వినియోగం, అభివృద్ధి కి సంబంధించి ప్రణాళికల రూపకల్పనలో వీరి పాత్ర కీలకం కానున్నది.

### అనుచరులకే ప్రాధాన్యత వైపు మొగ్గు...

జిల్లా వ్యాప్తంగా ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గాలకు కొత్తగా కోఆప్షన్ సభ్యులు జమ కానున్నారు. అయితే ఆయా సర్పంచ్ లు తన అనుచరులనే నియమించేందుకు వారు సొంతంగా జాబితా ను సిద్ధం చేసుకున్నారు. ఇది ఇలా ఉండగా పలు చోట్ల ఎన్నికలలో ఓటమి చెందిన అధికార పార్టీ నాయకులు, మరి కొన్ని చోట్ల ఉప సర్పంచ్ పదవులు పొందిన వారు తమ వారికే ఆ పదవులు వచ్చేలా పావులు కదుపుతున్నారు. ఇది ఇలా ఉండగా పంచాయతీలో పొత్తులో భాగంగా మూడు స్థానాలను కూడ పంచుకోవాల్సిందేనని ఆయా పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. మొత్తం మీద పంచాయతీ లకు కొత్తగా రానున్న కోఆప్షన్ సభ్యుల ఎన్నిక పై ప్రతీ ఒక్కరూ దృష్టి సారించారు. ఎవరికి వారే తమకు అనుకూలమైన వారికి పదవులు దక్కేలా కార్యచరణ ను రూపొందిస్తున్నారు. దీంతో గ్రామాలలో మళ్లీ రాజకీయ సందడి నెలకొంది. ఎవరిని ఈ పదవులు వరిస్తాయో వేచి చూడాల్సిందే మరి.

# పెరికసింగారంలో ప్రజా వ్యతిరేక పనులు



**-పట్టించుకోని పంచాయితీ, రెవెన్యూ అధికారులు**
**-పెరిక సింగారంలో అధికార దుర్వినియోగం**

**ప్రజాపక్షం/కూసుమంచి:** మండలంలోని పెరికిసింగారం గ్రామ పంచాయితీలో అధికార దుర్వినియోగం జరుగుతున్నట్లు గ్రామ ప్రజలు చెబుతున్నారు. పెరిక సింగారం గ్రామ పంచాయితీ కార్యాలయానికి ఎదురుగా ఉన్న గ్రామ కంట భూమిలో వాసంశెట్టి నాగేశ్వరరావు అతని కుమారులు కలిసి ఎటువంటి అనుమతులు లేకుండా బెల్ట్ షాపు నిర్వహణ కొరకు ఓ షాపు అక్రమంగా నిర్మించడాని గ్రామ ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. గ్రామ కంట భూమి సహజంగా పూర్వ కాలం నుండి గ్రామంలో ప్రజల అవసరాలకు వివిధ కార్యాలయాలు నిర్వహించుకోవడానికి ప్రజా అవసరాల కోసం పంచాయితీలు నిర్వహించుకోవడానికి పలు విధాలైన పనులకు మాత్రమే వినియోగించుకోవడం జరుగుతుంది. అటువంటి ప్రభుత్వ స్థలాలను గ్రామ పంచాయితీ అవసరాల కోసం ప్రభుత్వ అధికారులు ముఖ్యంగా రెవెన్యూ, గ్రామ పంచాయితీ, పంచాయితీ శాఖ అధికారులు కాపాడటం అనేది వారి అధికార ధర్మం కానీ ఇక్కడ గ్రామంలో వాసంశెట్టి నాగేశ్వరరావు అతని కుమారులు 2024 సంవత్సరంలో ఈ బెల్ట్ షాపు నిర్మాణం ప్రారంభించగా స్థానిక ప్రజలు దానిని అడ్డుకున్నారు. 2024డిసెంబర్ 6న మండల పరిషత్ అధికారులకు జిల్లా పంచాయితీ అధికారులకు తెలపడంతో బెల్టు షాపు నిర్వహణ పనులు నిలిపివేయడం జరిగింది. ఆ తర్వాత మళ్లీ పనులు ప్రారంభించిన సమయంలో 2025 ఏప్రిల్ 7న మరోసారి గ్రామ ప్రజలు అడ్డుకొని ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. ఆ తర్వాత మళ్లీ పనులు ప్రారంభించి సంక్రాంతి పండుగకు ప్రారంభించాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలియడంతో గ్రామ ప్రజలు 2026 జనవరి 12 తేదీన కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో కూడా జిల్లా అధికారులకు తెలియపరచడం జరిగింది. గ్రామ కంట భూమి గ్రామ ప్రజలకు ప్రజా అవసరాలకే ఉంచాలని కోరుతున్నప్పటికీ కొందరు రాజకీయ నాయకుల అండతో ప్రజా వ్యతిరేకమైన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఈ చర్యలను గ్రామ ప్రజలు వ్యతిరేకిస్తున్నారు.

### పట్టించుకోని పంచాయితీ, రెవెన్యూ అధికారులు...

ప్రభుత్వ అధికారులు గ్రామానికి సంబంధించిన గ్రామ కంఠ భూమిని అక్రమ నిర్మాణాలు నిలిపివేయడంతో తస్తారం చేస్తున్నారని గ్రామ ప్రజల తరపున ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు. ఓ పక్క గ్రామకంఠ భూమిని కాపాడాలని మండలం నుండి జిల్లా స్థాయి వరకు అధికారులకు చెబుతున్నప్పటికీ కొందరు అధికార దుర్వినియోగంతో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అధికారులు ఇప్పటి వరకు పట్టించుకోకపోవడం సరైనది కాదని గ్రామ ప్రజలు అధికారుల తీరును వ్యతిరేకిస్తున్నారు.

### ఆందోళనకు సిద్ధమవుతున్న గ్రామ ప్రజలు...

పెరికసింగారం గ్రామ కంఠభూమిలో ఎటువంటి అనుమతులు లేకుండా బెల్ట్ షాపు నిర్మిస్తున్న వాసంశెట్టి నాగేశ్వరరావు అతని కుమారులపై తక్షణమే రెవెన్యూ, పంచాయితీ అధికారులు పోలీసులు జోక్యం చేసుకొని నిలుపుదల చేయని పక్షంలో పెరిగసింగారం గ్రామం నుండి ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

### పంచాయితీ కార్యదర్శి సుస్మిత వివరణ...

పెరిక సింగారం గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయం ఎదురుగా ఉన్న భూమిలో చేపడుతున్న నిర్మాణానికి గ్రామ పంచాయితీ నుండి ఎటువంటి అనుమతులు లేవు అని పంచాయితీ కార్యదర్శి సుస్మిత తెలిపారు. అదే విధంగా ఆ నిర్మాణము నిలుపుదల చేయుట కొరకు నేను అనేక విధాలుగా కృషి చేశానని మండల జిల్లా అధికారులు సైతం సమాచారం ఉన్నదని, ఈ నిర్మాణం నిలుపుదల కోసం ఓ తరహా యుద్ధమే జరిగిందని నా స్థాయిలో నేను అన్ని విధాలుగా అక్రమ కట్టడాన్ని నిలుపుటకు కృషి చేశానని, అదే విధంగా వాసంశెట్టి నాగేశ్వరరావుకు కట్టడాన్ని నిలిపివేయాలని కోరుతూ నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## ప్రజాపక్షం క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** ప్రజా సమస్యలపై పోరాడే ప్రజాపక్షం దినపత్రిక 2026 క్యాలెండర్‌ను స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శివరామకృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు పతనం అయిపోతున్న సమయంలో విలువలను కాపాడే విధంగా అన్యాయాన్ని ప్రశ్నించే విధంగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ప్రజాపక్షం దినపత్రిక నిలుస్తుందన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లే విధంగా ప్రజాపక్షం పత్రిక పని చేయాలన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలి మృతి



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన బుధవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు పోలీసులు కథనం ప్రకారం వివరాలు ఎలా ఉన్నాయి. ఆంధ్ర రాష్ట్ర ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు గ్రామానికి చెందిన జగన్నాథ లక్ష్మీ (75)చండగూడ గ్రామంలో గల మృతురాలు కుమార్తె అయిన నాగమణి ఇంటికి వెళ్లే క్రమంలో జాతీయ రహదారిని దాటుతుండగా ప్రమాదవశాత్తు సత్తుపల్లి నుండి భద్రాచలం వైపు వెళ్లే ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో అక్కడికక్కడే వృద్ధురాలు మృతి చెందింది. మృతురాలి కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ శివరామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లక్ష్మీ మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదఛాయాలు అలుముకున్నాయి.

## కాంగ్రెస్ నాయకుడు మదర్ సాహెబ్ మృతి



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మదర్ సాహెబ్(62)బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. కాంగ్రెస్ పార్టీలో ఐఎన్‌టియూసి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, చంద్రుగొండ ఆటో యూనియన్ అధ్యక్షులుగా, అంబేద్కర్ హమాలీ యూనియన్ అధ్యక్షులుగా మరెన్నో పదువులు చేపట్టారు. మదర్ సాహెబ్(బాబా)పార్థివదేహానికి మూడు రంగుల జెండా కప్పి మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్య నాయక్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ తుమ్మలపల్లి సురేష్, నరసింహారావు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పండుగ పూట విషాదం

**-రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి**





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పండుగ పూట విషాదం నెలకొంది. కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం నగరంలోని ఎనిమిదవ డివిజన్ వైఎస్ఆర్ నగర్ కాలనీకి చెందిన దోమల మధు (22), కోటా మధు (24), తేజావత్ శ్రావణ్ , బానోత్ రాము వీరంతా స్నేహితులు. దోమల మధు, కోటా మధు, బానోత్ రాము లు డ్రైవర్లుగా పని చేస్తుండగా శ్రావణ్ క్వారీలో పని చేస్తున్నాడు. పండుగ కావడంతో వీరంతా బుధవారం మధ్యాహ్న సమయంలో సరదా కారులో రఘునాథపాలెం వైపు వెళ్లి తిరిగి వైఎస్ఆర్ కాలనీకి వస్తుండగా నూతన మెడికల్ కళాశాల సమీపంలో కారు అదుపుతప్పి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవింగ్ చేస్తున్న దోమల మధు అక్కడికక్కడే మృతిచెందాడు. మిగిలిన వారికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో కోటా మధు మృతిచెందాడు. శ్రావణ్ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తరలించారు. రాము ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. శ్రావణ్‌కు వివాహం జరగగా భార్య ఏడు నెలల గర్భిణీ. కోటా మధు తండ్రి మూడు నెలల క్రితమే మృతిచెందినట్లు బంధువులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిచెందడంతో వైఎస్ఆర్ కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

## సిపిఐ శత వసంతాల ముగింపు సభను జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** ఖమ్మంలో జనవరి 18న జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల ముగింపు సభను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని పుటానితండా గ్రామంలో బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. జనవరి 18న ఖమ్మంలోని ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభలో సిపిఐ సానుభూతిపరులు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. సిపిఐ వందేళ్లలో అనేక పోరాటాలను నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బానోత్ నాగేశ్వరరావు, బానోత్ కిషన్, బానోత్ లక్మా, బానోత్ లక్ష్మా, నునావత్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ రంగ వల్లులు ఆడబిడ్డల కళారూపాలు



**- పోటీలో గెలుపు ఓటములు సహజం**
**- ఎంఎల్‌ఏ కూనంనేని**



**ప్రజాపక్షం/కొత్తగూడెం :** చక్కగా చూడముచ్చటి రంగులతో వేసిన ఈ ముగ్గులు ఆడ బిడ్డల కళారూపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. స్థానిక శేషగిరి భవన్, సిపిఐ కార్యాలయంలో రోడ్, 7 నెంబర్ బజార్, పంజాబ్ గడ్డ ఏరియాల్లో సిపిఐ ఆధ్వర్యంలో సంక్రాంతిని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో విజేతలుగా నిలిచిన వారికి కూనంనేని బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ముగ్గుల పోటీలో గెలుపు ఓటములు సహజమని, ముగ్గుల వేసిన ప్రతీ ఒక్కరికీ బహుమతులు రావడం సాధ్యం కాదని, ముగ్గులో ఉన్న కళారూపాన్ని, రంగుల అమరిక, పండుగ శోభ ఉట్టి పడేలా వేసిన ముగ్గులను న్యాయ నిర్ణేతలు విజేతలను నిర్ణయిస్తారని చెప్పారు. బహుమతులు సాధించిన వారు మరింత కళాశోభితంగా ముగ్గులు వేసి ప్రతిభకు పదను పెట్టుకోవాలని, బహుమతులు రాని వారు కొత్త మెలుకులు నేర్చుకుని రాబోయే రోజుల్లో బహుమతులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. సంక్రాంతి పండుగ రైతులు, రైతు కూలీల పండుగని, శ్రమకి తగిన ఫలితం ఇళ్లకు చేరిన వేళ ఆనందోత్సాహాల నడుమ చేసుకునే ముచ్చటైన వేడుకని చెప్పారు. మారుతున్న కాలంలో ముగ్గులు వేయడం, కల్లాపులు చల్లడం, ఇల్లు అలకడం వంటివి తగ్గిపోయాయని, ఎక్కడ చూసినా ఫ్లోరింగ్, టైల్స్ కనిపిస్తున్నాయని చెప్పారు. ముగ్గులు వేయడం, అలకడం వంటివి చేయడం ద్వారా శాస్త్రోక్తమైన లాభాలు ఉంటాయని, శరీరంలోని అనేక నాడుల కదలికలు జరగడం ద్వారా ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఇలాంటి పర్వదినాల సందర్భంగా అయినా ముగ్గులు పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ఈ సంక్రాంతి అందరి జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని, రాబోయే రోజుల్లో మరింత ఉజ్వల భవిష్యత్‌తో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సుమారు 300 మంది వరకు పాల్గొన్న ఈ ముగ్గుల పోటీల్లో ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేయడంతో పాటు కన్సోలేషన్ బహుమతులు, పోటీలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా,న్యాయనిర్ణేతగా మాజీ కౌన్సిలర్ మునిగడప పద్మ, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, లక్ష్మి, కైసర్, షాహిన్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు : కూనంనేని



**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజానికానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నూతన ఏడాదిలో వచ్చే తొలి తెలుగు పండగు సంక్రాంతి అని, ఈ సంక్రాంతి పాడిపంటలు, రంగ వల్లులు, గాలిపటాలు, పిండి వంటలు, కొత్త అళ్లుల్లు, పిల్లలు పెద్దలతో నూతన శోభతో నిండుకుని ఉంటుందని చెప్పారు. ఇది రైతుల, రైతు కూలీల సంబురమని చెప్పారు. ఈ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతీ ఒక్క కుటుంబం ఆనందాలు విలసిల్లాలని, రంగవళ్లుల వలే జీవితాలు సప్తవర్ణమయం కావాలని అకాంక్షంచారు. ప్రతీ ఒక్కరూ నూతన శోభతో, ఆందంతో జీవితాలను గడపాలని అన్నారు.

## ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి యం జ్యోతి పిలుపునిచ్చారు. బుధవారం ములకలపల్లి మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో ఐద్వా జాతీయ మహాసభల సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించి ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా రాజకీయ, ఆర్థిక రంగాలలో రాణించాలని పాలకవర్గాలు మహిళలకు ఇంకా ఎక్కువ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 25 నుండి హైదరాబాద్ మహా నగరంలో జరగనున్న ఐద్వా అఖిల భారత మహా సభలను జయపద్రం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి పాయం అమల, సర్పంచ్ వగ్గెల రాధ, ఊకే పావని, మడివి వెంకటమ్మ, మడివి ఇందిర, కోర్స లావణ్య, జక్క సరోజినీ, మట్ల పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో భోగి మంటల సందడి





**ప్రజాపక్షం/వైరా:** కాంగ్రేస్ పార్టీ నాయకులు కొప్పురావూరి శబరినాధ్ ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుజామున నిర్వహించిన బోగి మంటలు వేడుక అంగరంగ వైభవంగా వైభవంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు పిడకలు వేసి బోగి మంటలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంక్రాంతి మూడు రోజుల పండుగలో భాగంగా తొలి రోజు బోగి వేడుకల సంబరాలు వైరాలోని గాంధీచౌక్‌లో అంగరంగ వైభవంగా ఆనంద కేరింతల మధ్య ఉత్సాహభరితంగా కొనసాగింది. చలిని సైతం లెక్కచేయకుండా యువత, మహిళలు , వృద్ధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. బోగి మంటల వేడుక సంప్రదాయబద్ధంగా సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పే విధంగా కొప్పురావూరి శబరినాధ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బోగి మంటలు వేసి దాని చుట్టూ మహిళలు, యువకులు, చిన్నారులు, పెద్దలు నృత్యాలు వేసి సందడి చేశారు. వ్యాపారాలు ఉద్యోగాల నిమిత్తం స్వస్థలాన్ని విడిచి వెళ్లి పండు గ సందర్భంగా ఇంటికి వచ్చిన ఇతర ప్రాంతాల్లో ఉండే వారు కూడా ఈ కార్యక్రమంలో హాజరై సంతోషంగా వేడుకలను జరుపుకున్నారు. హరిదాసుల కీర్తనలు గంగిరెద్దు ఆటతో హరిదాసుల పాటతో బోగి మంటలు వేడుక ఆధ్యాత్మిక శోభను అలుముకుంది. డుడు బసవన్నలు హరిలో రంగా హరి అంటూ దీవించే హరిదాసులు సన్నాయి డోలు వాయిద్యాలతో అనుగుణంగా ఆడే గంగిరెద్దులతో బోగి మంట వేడుక నేటి తరానికి సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పే విధంగా నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో లయన్స్‌క్లబ్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, మాజీ మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, వీరంశెట్టి సీతారాములు, నారపునేనిపల్లి సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రేస్ పెద్దలు ఈ కార్యక్రమానికి హాజరై వేడుకను తిలకించారు. ఈ కార్యక్రమంలో వనమా చిన్ని, కొప్పురావూరి కృష్ణమూర్తి, కొప్పురావూరి ఝాన్సి, రాణి, కొప్పురావూరి ప్రవళిక, మిట్టపల్లి నాగి, యంద్రపుడి శివశంకర్, నాయుడు వరుణ్, మాలె ఉదయ తేజ, కొణతాలపల్లి సుజిత్, రంగా సింహాద్రి, కొల్లా రాంబాబు, నూకల వా సు, వేముల కిషోర్, తెల్లాకుల సందీప్, సుగ్గల మాధవి, మిట్టపల్లి మహాలక్ష్మి , మౌనిక, అనూష, మిట్టపల్లి సౌమ్య, రూప పాల్గొన్నారు.

## ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండల పరిధిలోని పడమట నరసాపురం గ్రామ క్రీడా మై దానం (దండుమిట్ట తండా)లో సంక్రాంతి సందర్బంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. వేదికగా గత రెండు రోజులుగా ఎంతో ఉత్సాహంగా సాగిన గ్రామ స్థాయి క్రికెట్ టోర్న మెంట్ నేడు అత్యంత వైభవంగా ముగి సింది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 8 జట్లు పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని క్రీడాకారులు ప్రదర్శించాయి. పోటాపోటీగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లలో అద్భుత ప్రతిభ కనబరిచిన జట్లు, ప్రథ మ బహుమతి విజేత వాసు 11 (వాసు 11) జట్టు, ద్వితీయ బహుమతి విజేత హనుమాన్ 11 (హనుమాన్ 11) జట్టు, తృతీయ బహుమతి విజేత జైశ్రీరామ్ జట్టులు కైవసం చేసుకున్నాయి. విజేతలకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సంగం లక్ష్మి కుమారి చిన్నారాజు (గ్రామ సర్పంచ్), లేళ్ల గోపాల్ రెడ్డి, లేళ్ల అప్పిరెడ్డి (రామాలయ కమిటీ చైర్మన్), గోసు రామారావు (అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షులు) సంగం నాగరాజు, గ్రామ ముఖ్యులు పాల్గొని విజేతలకు నగదు పురస్కారాలు, షీల్డ్స్ అందజేస్తూ, యువత క్రీడల్లో రాణించడం గ్రామానికి గర్వకారణమని, ఈ టోర్నమెంట్‌ను ఎక్కడా ఎటువంటి ఆటంకాలు కలగకుండా, క్రమశిక్షణతో నిర్వహించిన దండుమిట్ట తండా మేనేజ్‌మెంట్ సభ్యులు గ్రామ పెద్దలు, క్రీడాకారులు ప్రత్యేకంగా అభినందించారు.

## రామదాసు జయంతి ఉత్సవాలకు రండి

**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఆహ్వానం**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఈ నెల 23 నుంచి జరగనున్న భక్తరామదాసు జయంతి ఉత్సవాలకు రావాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ను నిర్వహాకులు అహ్వానించారు. బుధవారం హైదరాబాద్ నుంచి మధిర వెళ్తున్న భట్టి మండలం లోని పైనంపల్లి టోలో గేట్ వద్ద స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భక్తరామదాసు విద్వత్ కళా పీఠం ప్రతినిధులు కలిసి అహ్వాన పత్రిక ను అందించారు. ఈ నెల 23 నుంచి 25 వరకు జరిగే ఉత్సవాలలో పాల్గొనాలని కోరారు. ఉత్సవాల ఏర్పాట్లు, జరిగే కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, కొమ్మినేని రమేష్ బాబు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, జెరిపోతుల బాబి, విద్యత్ కళాపీఠం, ప్రతినిధులు సాధు రాధాకృష్ణమూర్తి, పెండ్యాల గోపాలకృష్ణ మూర్తి, నంచర్ల దేవీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మన సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకందించాలి

**-మాజీ ఎంఎల్‌ఏ గుమ్మడి నరసయ్య**



**ప్రజాపక్షం/కారేపల్లి:** మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని మాజీ ఎంఎల్‌ఏ గుమ్మడి నరసయ్య అన్నారు. బుధవారం స్వగ్రామమైన గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్, పివైఎల్, పిఓడబ్ల్యూ, పిడిఎస్‌యు సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలోని మహిళలందరూ ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ఈసందర్భంగా క్రికెట్, వాలీబాల్‌తో పాటు పలు రకాల పోటీలను ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం స్థానిక సర్పంచ్ గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన ఉత్సవ ముగింపు వేడుకలలో మాజీ ఎంఎల్‌ఏ గుమ్మడి నరసయ్య, సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర నాయకులు పోటు రంగారావులు మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు పండుగలు మన సాంప్రదాయానికి ప్రతీకలని, మన సంస్కృతి మనతోనే ఆగిపోకుండా భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా పిల్లలకు మన పండుగల యొక్క విశిష్టతను వివరించాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు చంద్ర అరుణ, గుమ్మడి అనురాధ, గోకినపల్లి లలిత, సత్తిరెడ్డి, కోయ్యల శ్రీను, బాలు, పృథ్వీ, రాకేష్, మోహన్‌రావు, సందీప్, బిక్కసాని భాస్కర్, సక్రు, వేములపల్లి వీరన్న, అనసూర్య, రంగ్య, మొగిలి వెంకన్న పాల్గొన్నారు.